TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

సంపుటి : 01 సంచిక : 252 | ఆదివారం మే 18 2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5



# మహిళలే దేశానికి ఆదర్శం

» అందుకు ఇందిరాగాంధీ నిదర్శనం » కోటీశ్వరులను చేయాలన్నదే నా లక్ష్యం

» వీ హబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమంలో సిఎం రేవంత్


హైదరాబాద్,మే17 :
మహిళలే దేశానికి ఆదర్శమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ జేఆర్‌సీ కన్వెన్షన్‌లో వీహబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ..కోటిమంది మహిళలు కోటీశ్వరులు అయితే, ఆర్థికంగా రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళా శక్తిని ప్రపంచానికి ఇందిరాగాంధీ చూపించారు. రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేరుకోవాలంటే కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలి. మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం తీసుకొచ్చాం. ఆడబిడ్డలకు రూ.500కే సిలిండర్ అందిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణను మహిళలకే అప్పగించాం. ఈ నెల 21న ఇందిరా మహిళ స్టాళ్లను మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శిస్తారు. సెర్ప్ సభ్యుల సంఖ్యను కోటి మందికి చేర్చాలి. కార్పొరేట్ కంపెనీలకు డబ్బులు ఇస్తే తీసుకొని పలువురు దేశం విడిచి పారిపోతున్నారు. మహిళలకు ఇచ్చే ప్రతి రూపాయి వడ్డీతో సహా చెల్లిస్తున్నారని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరిశీలించారు. మహిళలే దేశానికి ఆదర్శం అని అన్నారు. మహిళలు కోటీశ్వరులు కావాలని, మహిళలకు అండగా నిలబడతానని, ఆర్థికంగా ఎదగండని రేవంత్ రెడ్డి సూచించారు. మహిళలు ఆర్థిక శిక్షణ పాటిస్తున్నారని, ఆడబిడ్డలను ప్రోత్సహించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఆడబిడ్డలు వ్యాపారంలో నిలదొక్కుకుంటే.. కుటుంబాలు ఆర్థికంగా బాగుంటాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఒక యూనిక్ ఐడి కార్డు ఇస్తామని, మహిళల ఆరోగ్యం నుంచి సంపాదన వివరాలన్నీ తెలిపేలా యూనిక్ ఐడి కార్డు లభిస్తుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు ఊరట భూ సేకరణ పోరాట కేసు కొట్టివేత



హైదరాబాద్,మే17
మంత్రి శ్రీధర్ బాబుకు ఊరట దక్కింది. ఆయనపై నమోదైన కేసును కోర్టు కొట్టివేసింది.కాళేశ్వరం ప్రాజెక్టు భూ సేకరణ అంశంలో మంత్రి శ్రీధర్‌బాబుపై సహా 13 మందిపై నమోదైన కేసును నాంపల్లి కోర్టు కొట్టివేసింది. 2017లో శ్రీధర్‌బాబుతోపాటు- పలువురు కాంగ్రెస్ నేతలపై అప్పటి ప్రభుత్వం కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే. కేసును కోర్టు కొట్టివేసిన అనంతరం శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడారు. భూములు కోల్పోతున్న రైతుల తరపున పోరాడితే కేసులు పెట్టారని, చివరికి న్యాయమే గెలిచిందని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రజా విచారణ చేస్తున్న సందర్భంగా రైతుల హక్కులను కాపాడేందుకు వినతిపత్రాన్ని ఇవ్వాలని వెళ్లాము. అధికారం అండతో మాపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఎనిమిదేళ్లపాటు ఈ కేసు నడిచింది.

2 లో



## త్వరలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ: మంత్రి పొన్నం

హైదరాబాద్:
త్వరలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం (మే 17) జీహెచ్‌ఎంసీ హెడ్ ఆఫీస్‌లో హైదరాబాద్ ఇన్ చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.



## సీఎం మార్పు, మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మహేశ్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్ డెస్క్:
సీఎం మార్పు ప్రతి పక్షాల తప్పుడు ప్రచారమన్నారు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్. మే నెలాఖరులో లేదా జూన్ మొదటి వారంలో మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశం ఉందన్నారు. పలు సమీకరణాల వల్లే మంత్రి వర్గ విస్తరణలో జాప్యం జరుగుతోందన్నారు. మంత్రులు అందరం కలిసే ఉన్నామని.. కావాలనే కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ప్రజలకు ఉన్న అవసరాలు తీర్చడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు వక్రీకరించారని చెప్పారు మహేహ్ కుమార్ గౌడ్. . సోషల్ మీడియా లో తప్పుడు ప్రచారం చేసిన వారిపై సైబర్ క్రైమ్ లో కేసు పెడతామన్నారు. సోషల్ మీడియా అసత్య ప్రచారాలపై మధ్య ప్రదేశ్ విధానం అమలు చేస్తామని చెప్పారు.

2లో..



## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

హైదరాబాద్,మే17
పార్టీలకు అతీతంగా హైదరాబాద్ అభివృద్ధికి ప్రజాప్రతినిధులంతా కలిసికట్టుగా పనిచేయాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికలప్పుడు రాజకీయాలని, తరవాత అంతా అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు. దేశాభివృద్ధికి ఇదే కీలకమని అన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే పదవులు, రాజకీయ పార్టీలు శాశ్వతం కాదన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎస్పీఆర్ హిల్స్‌లో రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించిన రిజర్వాయర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ , మేయర్ విజయలక్ష్మి, స్థానిక ప్రజాప్రతినిధులు, జలమండలి ఎండీ అశోక్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. హైదరాబాద్ అభివృద్ధికి సహకరిస్తామని కేంద్రం చెబుతోందన్నారు. మెట్రో డీపీఆర్‌ను పూర్తిస్థాయిలో కేంద్రానికి పంపలేదని.. సమగ్రంగా పంపిస్తే ఆలోచిస్తుందని చెప్పారు. ప్రజలకు ఎలా మేలు చేస్తున్నామనేది నేతలు ఆలోచించాలని తెలిపారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు.. తర్వాత అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు.

## తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు

» కరీంనగర్ వేదికగా కెసిఆర్ ఉద్యమ పిలుపు

» అదో చారిత్రక సన్నివేశమన్న కెటిఆర్



హైదరాబాద్,మే17
దశాబ్దాలపాటు- దగాపడ్డ తెలంగాణ ప్రజల ఆకాంక్షలే లక్ష్యంగా ప్రత్యేక రాష్ట్ర సాధనకు పునాది వేసిన తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు అవుతుందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తు చేశారు. కరీంనగర్ వేదికగా ఉద్యమ రథసారథి కేసీఆర్ ఆనాడు పూరించిన సమరశంఖం ఢిల్లీ వరకూ ప్రతిధ్వనించిన అపూర్వ సందర్భమది అని పేర్కొన్నారు. తెలంగాణ నలువైపుల నుంచి లక్షలాదిగా తరలివచ్చిన ఆ జనప్రవాహం.. ఓ సముద్రాన్నే తలపించిన చారిత్రక సన్నివేశమది. తెలంగాణ వచ్చేదా సచ్చేదా అని ఎంతో మంది అడుగడుగునా అవమానించినా, రకరకాలుగా అవహేళన చేసినా వెన్నుచూపని ఆ ధీరోదాత్తుడి సంకల్పం ప్రపంచ ఉద్యమాల చరిత్రలోనే ఓ చెరగని సంతకం.

2 లో

## 2200 మంది అనాధ చిన్నారులకు హెల్త్ కార్డులు



హైదరాబాద్:
తల్లిదండ్రులు లేని పిల్లలంతా ప్రభుత్వ బిడ్డలేనని మంత్రి సీతక్క అన్నారు. తల్లిదండ్రులు లేని లోటును తీర్చి వాళ్ళు ఎదిగే విధంగా ప్రభుత్వం మానసిక ధైర్యా న్ని కల్పిస్తుందని స్పష్టం చేశారు. శిశువిహార్ సంరక్షణలో ఉన్న అనాధ చిన్నారులకు మరో మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ఆరోగ్యశ్రీ కార్డులు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...వారికి హెల్త్ కార్డులు ఇవ్వడం ఒక విప్లవాత్మక నిర్ణయమన్నారు. ఈ నిర్ణయంతో కుటుంబం లేదని బాధను తీరుస్తున్నట్లు తెలిపారు. మొదటిసారిగా హైదరాబాదులో 2200 మంది అనాధలకు ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులను అందజేస్తున్నా మని, దీన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడైనా సరే ఆసరా లేని పిల్లల్ని చేరదీయాలని, వారిని సంరక్షిస్తే నెలకు రూ.4500 ఇస్తామని ప్రకటించారు. చిన్నారులతో కలిసి మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ భోజనం చేశారు.

## జరిమానా విధిస్తాం జాగ్రత్త

▶ గ్రూప్-1 అభ్యర్థులకు సుప్రీంకోర్టు హెచ్చరిక

▶ మళ్లీ మళ్లీ ఎందుకు వస్తారంటూ సీరియస్

▶ పిటిషన్ విత్‌డ్రా చేసుకున్న అభ్యర్థులు



న్యూఢిల్లీ:
'మీ ఇష్టం వచ్చినట్లు ఒకే విషయంపై పదే పదే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే జరిమానా విధించాల్సి ఉంటుంది జాగ్రత్త..'అని గ్రూప్-1 అభ్యర్థులను సుప్రీంకోర్టు హెచ్చరించింది. 'ఈ విషయమై గతంలోనూ కొందరు కోర్టును ఆశ్రయించారు. పరీక్షలు అయ్యాక దీనిపై వాదనలు అవసరమా అని అప్పుడే మేం ప్రశ్నించాం. ఆ పిటిషన్‌ను డిస్మిస్ చేశాం. ఇప్పుడు మళ్లీ మీరెందుకు వచ్చారు? మేం డిస్మిస్ చేసిన విషయం మీకు తెలియదా?'అంటూ నిలదీసింది.

2 లో

# సంపాదకీయం

## మళ్లీ చైనా ‘నామకరణోత్సవం’



కయ్యానికి కాలుదువ్వటం, గిల్లికజ్జాలకు దిగటం చైనాకు అలవాటైన విద్య. అందులో భాగంగానే మన అరుణాచల్‌ప్రదేశ్ ప్రాంతాలకు మాండరిన్ పేర్లు తగిలించి మళ్లీ పేచీకి దిగింది. తమ దేశంలో పేర్లు మార్చుకుంటే అది అంతర్గత వ్యవహారమవుతుంది. దాని వెనక ఏ సెంటిమెంటువున్నదో బయటివారికి అనవసరం. కానీ పొరుగు ప్రాంతాలకు కొత్త పేర్లు ఆలోచించే భారాన్ని ఎందుకు నెత్తినేసుకున్నట్టు? ఏదైనా ప్రాంతాన్ని సొంతం చేసుకునేముందు ఆ ప్రాంతానికి తమదైన పేరు తగిలిస్తే సరిపోతుందని చైనా నేతలు భావిస్తున్నట్టున్నారు. సంబంధాలు మెరుగుపడతాయనుకున్న ప్రతిసారీ కొత్త పేచీకి దిగటం చైనాకు రివాజైంది. 2020లో గల్వాన్ లోయలో అకారణంగా ఘర్షణ లకు దిగి మన జవాన్లు 20మందిని బలితీసుకుంది. తాను కూడా మన జవాన్ల చేతుల్లో భారీ నష్టం చవిచూసింది. చర్చోపచర్చల తర్వాత ఇప్పుడిప్పుడే సంబంధాలు మెరుగవుతు న్నాయి. మానస సరోవర యాత్రకు మన యాత్రికులను అనుమతిస్తామని నాలుగేళ్ల తర్వాత ఇటీ వలే చైనా ప్రకటించింది. ఈలోగానే హఠాత్తుగా ఈ వివాదాన్ని తెరపైకి తెచ్చింది. అరుణాచల్‌పై ఏదోరకంగా ఆధిప త్యాన్ని చాటుకునే ప్రయత్నం చేయటం, దాన్ని ‘వివాదాస్పద ప్రాంతం’గా అభివర్ణించటం చైనా ఎప్పుడూ మానుకోలేదు. ఇరు దేశాల మధ్యా సుహృద్భావ సంబంధాలు ఏర్పడి అయిదు దశాబ్దాల వుతోంది. శిఖరాగ్ర సమావేశాలు జరగటం, ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు కుదరటం, ఇరువైపులా పౌరులు రాకపోకలు సాగించటం వంటివన్నీ కొనసాగుతున్నాయి. కానీ మన అధినేతలెవరైనా అరుణాచల్ వెళ్లినప్పుడల్లా మతిభ్రమించినట్టు గొడవకు దిగటం అలవాటైంది. గగనతలాన్ని అతిక్రమించి అరుణాచల్‌లోకి చైనా యుద్ధ విమానాలు చొచ్చుకురావటం కూడా షరా మామూలే. ఈ చిత్ర విచిత్ర విన్యాసాల్లో భాగమే అరుణాచల్‌లోని ప్రాంతాలకు కొత్త పేర్లు పెట్టడం. మొదటగా 2017లో దీన్ని ప్రారంభించింది. అటు తర్వాత 2021నుంచి వరసగా ఇదే పని చేస్తోంది. మళ్లీ తాజాగా మరోసారి తన పైత్యాన్ని ప్రదర్శించింది. 2017లో మొత్తం ఆరు ప్రాంతాలకు కొత్త పేర్లు పెట్టింది. ఇంచుమించు ఆ రాష్ట్రం నలుదిక్కులావున్న ప్రాంతాలు ఇందులో ఉన్నాయి. 2021లో 15 జనావాస ప్రాంతాలూ, నాలుగు పర్వతాలూ, రెండు నదులూ, ఒక పర్వతప్రాంత మార్గమూ ఎంపిక చేసుకుని మాండరిన్ పేర్లు పెట్టింది. 2023లో 11, ఆ మరుసటేడాది 30 ప్రాంతాలు ఎంపిక చేసుకుని పేర్లు మార్చింది. తాజాగా 27 ప్రాంతాలకు చైనా కొత్త పేర్లు పెట్టింది. ఇందులో రెండు భూభాగాలూ, రెండు జనావాస ప్రాంతాలూ, అయిదు పర్వత శిఖరాలూ, రెండు నదులతోసహా అనేకం ఉన్నాయి. ఈసారి అదనపు విశేషం ఏమంటే... వీటిని పాలనాపరమైన సబ్ డివిజన్లుగా విభజించి ఏవి ఏ పరిధిలోకొస్తాయో ఏకరువు పెట్టింది. పైకి చూడటానికి ఇదంతా తెలివితక్కువతనంగా, పనికిమాలిన చర్యగా అనిపించవచ్చు. కానీ భవిష్యత్తులో ఆ ప్రాంతాలు తనవేనని దబాయించటానికే ఇంత శ్రమ తీసుకుంటున్నదని వ్యూహాత్మక వ్యవహారాల నిపుణులంటారు. దక్షిణ చైనా సముద్ర ప్రాంతంలో దీవులకు కూడా ముందు ఈ మాదిరిగానే పేర్లు తగిలించి, అటుతర్వాత అవి ఎప్పటినుంచో తమవని పేచీకి దిగింది. జపాన్‌తోనూ సెంకాకు దీవుల విషయంలో ఇదే మాదిరిగా గొడవ ప్రారంభించింది. అరుణాచల్‌లో దాదాపు 90,000 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని తనదిగా చెప్పుకోవటం చైనాకు ఎప్పటినుంచో అలవాటు. మన దేశం బ్రిటిష్ వలసపాలకుల ఏలుబడిలోవుండగా 1914లో సిమ్లాలో భారత్, టిబెట్‌ల మధ్య సరిహద్దు ఒప్పందం కుదిరింది. దాని ఆధారంగా ఉనికిలోకొచ్చిన మెక్‌మెహన్ రేఖ రెండు ప్రాంతాలనూ విభజిస్తుంది. ఆ సమయంలో చర్చల్లో పాల్గొన్న చైనా ప్రతినిధి ఇందుకు ఆమోదం తెలిపేందుకు నిరాకరించాడు. అంతర్జాతీయ ఒప్పందాలు కుదుర్చు కునే స్వాతంత్ర్యం టిబెట్‌కు లేదని వాదించాడు. 1949లో అక్కడ కమ్యూనిస్టులు అధికారంలోకొచ్చాక వారు కూడా ఈ వాదననే తలకెత్తుకున్నారు. చారిత్రకంగా అరుణాచల్... టిబెట్‌లో అంతర్భాగమని చెబుతూ అందుకు తవాంగ్, లాసాల్లోని బౌద్ధారామాల మధ్య ఉన్న సంబంధాలను ఏకరువు పెడుతోంది. అరుణాచల్‌ను దక్షిణ టిబెట్‌గా భావిస్తూ తనదైన మాండరిన్‌లో జంగ్నాన్ అనటం, అక్కడివారికి విడి వీసాలు జారీచేయటం కూడా పాత ధోరణే. ఒకపక్క వాస్తవాధీనరేఖ వద్ద అయిదేళ్ల క్రితం జరిగిన ఘర్షణలపై చర్చలు సాగుతూ, ఇప్పుడి ప్పుడే సాధారణ పరిస్థితులు ఏర్పడుతుండగా మళ్లీ పేర్ల జోలికి పోవటంలో మతలబువుంది. ఇటీవలి ఆపరేషన్ సిందూర్ సందర్భంగా పాకిస్తాన్‌కు చైనా అందించిన ఆయుధ సామగ్రి సంగతి వెల్లడైంది. అవి మన త్రివిధ దళాల శక్తిముందు సరిపోలేదు. మనతో చెలిమికి చిత్తశుద్ధితో ప్రయత్ని స్తున్నట్టు కనబడుతూనే ఈ వివాదంలో పాక్ పక్షం చేరింది. ఈ సమయంలో పేర్ల వివాదం రాజేస్తే దృష్టి మళ్లించటం సులభమవుతుందని చైనా అంచనా వేసుకున్నట్టు కనబడుతోంది. వ్యూహాత్మకంగా అరుణాచల్ మనకెంతో ముఖ్యమైనది. ఈశాన్య భారత్‌కు ఇది రక్షణకవచంగా ఉపయోగపడు తుంది. ఈ ప్రాంతాన్ని ఎలాగైనా సొంతం చేసుకుంటే ఆగ్నేయాసియా దేశాలతో సాన్నిహిత్యం మరింత పెరుగుతుందని చైనా ఆశిస్తోంది. అదీగాక ఇక్కడ సహజవనరులు పుష్కలంగావున్నాయి. జల విద్యుదుత్పత్తికి వీలుంటుంది. ఈ ప్రాంత నదుల్ని గుప్పెట్లో పెట్టుకుంటే భవిష్యత్తులో నీటిని ఆయుధంగా వాడుకోవచ్చు. ఇంత దురాలోచనతో చైనా వేస్తున్న ఎత్తుగడలను మొగ్గలోనే తుంచటం, పేర్లు మార్చినంతమాత్రాన భౌగోళిక వాస్తవికతలు తారుమారు కావని చెప్పటం అవసరం.

## మంత్రి శ్రీధర్ బాబుకు ఊరట భూ సేకరణ పోరాట కేసు కొట్టివేత

మొదటిపేజీ తరువాయి
తాజాగా న్యాయస్థానం కొట్టివేసింది. ఇది ప్రజా విజయం. రైతుల విజయం. పేదరైతు ఘోషను న్యాయస్థానం విన్నది. అధికారం ఉందని నాడు కేసులు పెట్టారు. పోలీసులను అడ్డగోలుగా వినియోగించు కున్నారు. కానీ, ఇవాళ ప్రజాస్వామ్యం ఉంది. చట్టాలను నమ్ముతూ మేం ముందుకు వెళ్తున్నాం. మాకు అధికారం ఉందని ఎక్కడా దుర్వినియోగం చేయడం లేదు. భారాస ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కూడా నిలవలేదు. దానిపైనా విచారణ జరుగుతోంది. తప్పు చేసిన వాళ్లు కచ్చితంగా శిక్ష అనుభవించాల్సిందేనని అన్నారు.

## తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు

మొదటిపేజీ తరువాయి
ఒక అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ, ఒక్కరితో మొదలైన ఆనాటి ప్రయాణం అనుకున్న గమ్యాన్ని ముద్దాడటమే ఒక చారిత్రక విజయమైతే.. ఇక ఉద్యమ నాయకుడే ఉత్తమ పాలకుడై, సాధించిన తెలంగాణను పదేళ్లలోనే దేశానికే దారిచూపి దీపస్తంభంలా తీర్చిదిద్దిన ఆ దార్శనికత.. ప్రతి తెలంగాణ బిడ్డకు ఎప్పటికీ గర్వకారణం అని కేటీ- ఆర్ పేర్కొన్నారు. జై తెలంగాణ.. జై కేసీఆర్ అని కేటీఆర్ వివరించారు.

## త్వరలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ: మంత్రి పొన్నం

మొదటిపేజీ తరువాయి
ఈ రివ్యూ మీటింగ్‌లో మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ, జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్ వీ కర్ణన్, జోనల్ కమిషనర్‌లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మాన్సూన్ యాక్షన్ ప్లాన్, SNDP, పారిశుధ్యం, ఇంజనీరింగ్ నిర్వహణ, స్ట్రీట్ లైట్స్‌పై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. సమీక్ష సమావేశంలో హైదరాబాద్ అభివృద్ధి పనులపై చర్చించామని తెలిపారు. ప్రాజెక్టులను వేగంగా ముందుకు తీసుకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించానని చెప్పారు. వర్షాకాలంలో వచ్చే సమస్యలను తగ్గించేలా క్షేత్ర స్థాయిలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించానని తెలిపారు. నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేసి అర్హులకు అందజేస్తామని పేర్కొన్నారు. నగరంలో స్ట్రీట్ లైట్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించామని తెలిపారు. మెట్రో రైల్ చార్జీల పెంపుపై మంత్రి పొన్నం స్పందించారు. వయబుల్ కాని కారణంగా మెట్రో ఛార్జీలు పెంచినట్లు సంస్థ నిర్వహకులు చెబుతున్నారు.. దానిపై ప్రభుత్వం రివ్యూ చేస్తుందని చెప్పారు. హైదరాబాద్ ఇన్చార్జి మంత్రిగా నేను కూడా ఛార్జీలు తగ్గించమని విజ్ఞప్తి చేస్తానని అన్నారు.

## జరిమానా విధిస్తాం జాగ్రత్త

మొదటిపేజీ తరువాయి
సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడంతో.. అభ్యర్థులు పిటిషన్‌ను విత్‌డ్రా చేసుకున్నారు, ఆ పిటిషన్ విత్‌డ్రాకు ధర్మాసనం అనుమతి ఇచ్చింది.

గ్రూప్-1,2,3 నోటిఫికేషన్లకు సంబంధించిన జీవో 29, జీవో 33ను, పీహెచ్‌సీ రిజర్వేషన్లు వర్టికల్‌గా అమలు చేయడాన్ని సవాల్ చేస్తూ కుమ్మరి ప్రవీణ, మరో 12 మంది 370 పేజీలతో కూడిన రిట్ పిటిషన్‌ను ఏప్రిల్ 30న సుప్రీంకోర్టులో దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ జోమాల్య బగ్చిలతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎస్.నిరంజన్ రెడ్డి, పిటిషనర్ల తరపున రానా ముఖర్జీ వాదనలు వినిపించారు.

గ్రూప్-1 నోటిఫికేషన్ వ్యవహారంలో జీవో 29 రద్దు అంశంపై సుప్రీంకోర్టు ఇప్పటికే విచారణ జరిపి, కొట్టివేసిందని నిరంజన్ రెడ్డి ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం అభ్యర్థులపై సీరియస్ అయ్యింది. ‘పిటిషన్‌లో కొత్తగా ఏం ఉంది? ఒకే అంశంపై ఇంతమంది ఇన్నిసార్లు ఎందుకు? ఇలా చేస్తే జరిమానా విధిస్తాం..’అని హెచ్చరించింది. దీంతో పిటిషన్‌ను విత్‌డ్రా చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని రానా ముఖర్జీ అభ్యర్థించగా ధర్మాసనం అంగీకరించింది.

## సీఎం మార్పు, మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మహేశ్ కీలక వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి
మే 26 , 27 తేదీల్లో పీసీసీ కార్యవర్గం ఖరారయ్యే అవకాశం ఉందని తెలిపారు. బీఆర్ఎస్ మూడు ముక్కలాట నడుస్తుందన్నారు. మహిళా కాంగ్రెస్ ఆందోళన సర్వ సాధారణమన్నారు. మహిళలకు కాంగ్రెస్ లో ఉన్నంత ప్రాధాన్యత మరే పార్టీలో లేదన్నారు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్.సీఎం రేవంత్ రెడ్డి వల్లే మంత్రి వర్గ విస్తరణ ఆగిందని బీజేపీ నేతలు విమర్శిస్తున్నారు. అలాగే రాష్ట్రంలో సీఎం మార్పు ఖాయమంటూ ఇటీవల బీజేపీ,బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. ఈ క్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ ఈ వ్యాఖ్యలను ఖండించారు.

## డ్రగ్స్ కట్టడిలో తెలంగాణ అగ్రస్థానం

### ఎక్స్ వేదికగా పోలీసులకు సిఎం రేవత్ అభినందనలు

డ్రగ్స్ కట్టడిలో ప్రపంచంలోనే తెలంగాణ అగ్రస్థానం సాధించడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ’ఎక్స్’ వేదికగా పోస్టు చేశారు. 138 దేశాలతో పోటీపడి ప్రథమ స్థానం సాధించడం గర్వంగా ఉందని చెప్పారు. ఈ ఘనత సాధించిన హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్, ఆయన బృందానికి అభినందనలు తెలిపారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణకు కృషి చేస్తున్న ప్రతి పోలీసుకు మద్దతుగా ఉంటామన్నారు. ప్రపంచానికే తెలంగాణ రోల్ మోడల్‌గా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు.

## కొనసాగుతన్న సరస్వతీ పుష్కరాలు పుణ్యస్నానం ఆచరించిన మంత్రి తుమ్మల

కాళేశ్వరం సరస్వతి నది పుష్కరాలు ఘనంగా సాగుతున్నాయి. పుష్కర ఘాట్‌లో మూడో రోజు పుణ్యస్నానాలు ఆచరించేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కాళేశ్వరం ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. శుక్రవారం రాత్రి గాలివాన బీభత్సం కారణంగా రహదారులన్నీ బురదమయంగా మారాయి. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ప్రత్యేక హెలికాప్టర్‌లో కాళేశ్వరానికి చేరుకున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పుణ్య స్నానం ఆచరించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. కాళేశ్వరం ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలకు సహకరించారు. ఇకపోతే కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు వెళ్లే భక్తుల వాహనాలకు టోల్ ట్యాక్స్ రద్దు చేశారు. ఈమేరకు భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ ప్రకటించారు. వాహనాల రద్దీ నియంత్రణకు టోల్ ట్యాక్స్ రద్దు చేసినట్లు ప్రకటించారు.

## ఆపరేషన్ సిందూర్‌కు మద్దతు అనంతలో తిరంగా ర్యాలీ

### భారత్ సత్తా చాటిందన్న మంత్రి పయ్యావుల

ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో దేశ సైనికులకు కృతజ్ఞతలు తెలుపుతూ అనంతపురంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా.. జాతీయ జెండా చేత పట్టు-కుని నగర వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్.. ఎమ్మెల్యేలు దగ్గుపాటి, పల్లె సింధూర, బండారు శ్రావణి ఇతర ప్రజా ప్రతినిధులు సహా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ జగదీష్ ,మాజీ సైనికులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నగరంలోని ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్స్ నుండి సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న జాతీయ జెండా స్తంభం వరకు జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ... ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రపంచానికి మన త్రివిధ దళాల సత్తా చాటామన్నారు. ఉగ్రవాదం పేరుతో దేశాభివృద్ధిని అడ్డుకునే కుట్రలు, కుతంత్రాలు దేశాన్ని ఏమీ చేయలేవన్నారు. మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మన దేశ సైన్యం శక్తి ఏంటన్నది యావత్ దేశానికి తెలిసిందన్నారు. పెహల్గాంలో అమాయక పర్యాటకుల ప్రాణాలు తీస్తే.. మన సైనికులు కేవలం ఉగ్రవాద శిబిరాలపై మాత్రమే దాడులు చేశారన్నారు. గుంటూరులో ఆపరేషన్ సింధూర్ సైనికులకు మద్దతుగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, రామాంజనేయులు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, మేయర్ కోవెలమూడి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. ర్యాలీకి భారీగా హాజరైన ప్రజలు.. జాతీయ జెండాలతో నగరవీధులలో ర్యాలీ నిర్వహించారు. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పహల్గాంలో ఉగ్రవాదుల దాడి అత్యంత దుర్మార్గం అని పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో ఉగ్రవాదులను అంతం చేశామనన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న సైన్యానికి హట్సాఫ్ అని, దేశం కోసం ప్రాణాలు అర్పించిన మురళీ నాయక్ త్యాగాన్ని దేశ ప్రజలు మర్చిపోరన్నారు. ఎన్డీఏ ప్రభుత్వానికి దేశ రక్షణే మొదటి ప్రాధాన్యం అని పెమ్మసాని చెప్పుకొచ్చారు.

## జల్సాలకు అలవాటు పడి మోసాలు కార్లు అద్దెకు నడుపుతూ యజమానులకు టోకరా

చాలామంది పేకాట, బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టుకొని అప్పుల పాలవుతున్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతుండగా.. మరికొందరు ఈజీ మనీ కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. పేకాట, ఆన్‌లైన్ బెట్టింగ్, మద్యంకు బానిసైన ఓ వ్యక్తి కార్లు రెంటు-కు తీసుకొని.. యజమానులకు టోకరా వేశాడు. ఈఘటన విజయవాడలో చోటు-చేసుకుంది. అప్పుల ఊబిలో కూరుకుపోయిన కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతుండగా.. మరికొందరు ఈజీ మనీ కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. పేకాట, ఆన్‌లైన్ బెట్టింగ్, మద్యంకు బానిసైన ఓ వ్యక్తి కార్లు రెంటుకు తీసుకొని.. యజమానులకు టోకరా వేశాడు. ఈఘటన విజయవాడలో చోటు-చేసుకుంది. ట్రావెల్స్ తిప్పే యజమానులను సాయిరాం టార్గెట్ చేశాడు. సాయిరాం విజయవాడలోని పలు ప్రాంతాల్లో కార్ రెంటుకు తీసుకుని.. మొదట్లో ఒకటి, రెండు అద్దెలు కరెక్టుగా ఇచ్చేవాడు. నమ్మకం కుదిరాక పది రోజులు ఊరు వెళ్తున్నాను అని చెప్పి.. కార్లు తీసుకెళ్లి వేరే వేరే ప్రాంతాల్లో తాకట్టు- పెట్టేవాడు. వచ్చిన డబ్బుతో జూదాలు ఆడేవాడు. విజయవాడ పెనమలూరులో నివాసం ఉంటున్న కుందేటి సాయిరాం అనే వ్యక్తి పేకాట, ఆన్ లైన్ బెట్టింగ్ సహా మద్యంకు బానిసయ్యాడు. విజయవాడ కుమ్మరి పాలెం ప్రాంతానికి చెందిన కళ్యాణ్ అనే ట్రావెల్స్ యజమాని దగ్గర మార్చి 13వ తారీఖున మారుతి స్విఫ్ట్ డిజైర్ కారును సాయిరాం అద్దెకు తీసుకున్నాడు. కారు ఇంతకీ తిరిగి ఇవ్వకపోవడంతో.. ట్రావెల్స్ యజమాని కళ్యాణ్ భవానిపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తులో భాగంగా పడమట, పెనమలూరు పోలీసు స్టేషన్లలో కూడా కేసులు నమోదైనట్లు- తేలింది. విజయవాడలో పలు ప్రాంతాల్లో కార్లు రెంటు-కు తీసుకొని రూ.50 లక్షల టోకరా వేశాడని తెలిసింది. పోలీసులు సాయిరాం కోసం గాలిస్తున్నారు.

## తిరుపతి గంగమ్మ జాతరకు అరుదైన గుర్తింపు పాఠ్యాంశంగా చేర్చిన తమిళనాడు ప్రభుత్వం

రాయలసీమలో సుప్రసిద్ధ జాతరగా పేరొందిన తిరుపతి తాతయ్యగుంట ’గంగమ్మ జాతర’కు అరుదైన గౌరవం దక్కింది. పాఠ్య పుస్తకాలలో జాతరను పాఠ్యాంశంగా తమిళనాడు ప్రభుత్వం పెడుతోంది. పదో తరగతి తెలుగు రీడర్‌లో గంగ జాతర పాఠ్యాంశం ఉంటుంది. ఎస్వీ యూనివర్సిటీ ప్రొఫెసర్ పేట శ్రీనివాసులు రెడ్డి రాసిన గంగ జాతరను తమిళనాడు సర్కార్ పాఠ్యాంశంగా ముద్రించింది. జానపద సాహిత్యాన్ని ఆదరించిన తమిళనాడు ప్రభుత్వానికి రచయిత పేటశ్రీ ధన్యవాదాలు తెలిపారు. తిరుపతి గంగమ్మ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ 2023లో ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. గంగమ్మ తల్లి జాతరకు దాదాపు తొమ్మిది శతాబ్దాల గొప్ప చరిత్ర ఉంది. గంగమ్మను శ్రీ వేంకటేశ్వర స్వామి చెల్లెలుగా భావిస్తారు. శ్రీవారికి స్వయాన చెల్లెలుగా టీ-టీ-డీ నుంచి గంగమ్మ సారె అందుకుంటోంది. సనాతన సంప్రదాయాలు, సంస్కృతిని అనుసరిస్తూ జాతరలో రోజుకో వేషం ధరిస్తూ ఏడు రోజుల పాటు- భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. దుష్టుల నుంచి స్త్రీలను కాపాడటానికి స్వయానా అమ్మవారు వివిధ వేషాలతో సాక్షాత్కరించిందన్న విశ్వాసంతో భక్తులు మొక్కులు చెల్లించుకొంటు-న్నారు. మాతంగి వేషంలో మగవారు మహిళల దుస్తులతో నృత్యం చేస్తూ.. అమ్మవారిని దర్శించుకోవడం జాతరలో ప్రత్యేక ఆకర్షణ. ప్రతి ఏడాది చైత్రమాసం చివరి వారంలో ఏడు రోజుల పాటు- జాతర జరుగుతుంది.

# ప్రజల సమస్యల్ని సత్వరమే పరిష్కరిస్తాం

**- మంత్రి పొంగులేటి**

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) మే 17 :** భూభారతి చట్టం రైతుల చుట్టమని, రైతులు, ప్రజల భూ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని, పేదలకు న్యాయం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలతో లక్షలాదిమంది ప్రజలు, మేధావుల అభిప్రాయాలు సేకరించి భూభారతి చట్టాన్ని తీసుకొచ్చా మని తెలిపారు. శనివారం జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును మంత్రి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. భూభారతి చట్టం దేశంలోని రోల్ మోడల్ గా నిలుస్తుందని, 18 రాష్ట్రాలలో భూ చట్టాలపై అధ్యయనం చేశామని, అక్కడ భూ సమస్యలకు సంబంధించి ఏమేం చర్యలు చేపట్టారో తెలుసుకున్నా మన్నారు. లక్షలాది మంది ప్రజలు, మేధావుల అభిప్రా యాలు ఆకాంక్షల మేరకు భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. పేదవారికి న్యాయం జరగాలని, భూమి ఉన్న ఆసాములకు ఇబ్బందులు కలగవద్దని ఉద్దేశంతోనే అద్భుతమైన చట్టాన్ని తెచ్చామని తెలిపారు. రాష్ట్రంలో మళ్లీ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని, అందులో భాగంగానే జూన్ రెండు నుంచి రాష్ట్రంలోని పదివేల పైగా రెవెన్యూ గ్రామాలకు రెవెన్యూ అధికారులకు కేటాయిస్తామని చెప్పారు. గతంలో కేసీఆర్ నాలుగు గోడల మధ్య నలుగురు వ్యక్తులు కలిసి ధరణి అనే చట్టాన్ని తీసుకొచ్చి ప్రజలను తిప్పలు పెట్టారని పేర్కొన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన రెవెన్యూ గ్రామ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వివిధ భూ సమస్యలకు సంబంధించి 13వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సత్వరమే పరిష్కరించేందుకు దృష్టి పెట్టామని పేర్కొన్నారు. ప్రతి భూ సమస్యకు పరిష్కారం లభించే విధంగా భూభారతి చట్టాన్ని రూపొందించామని, తాసిల్దార్ స్థాయి నుంచి సిసిఎల్ఏ వరకు అధికారాలను వికేంద్రీకరించి రైతులకు మేలు జరిగేలా చూస్తున్నామన్నారు. భూ సమస్యలకు సంబంధించి అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు.

**మే- నెలాఖరు వరకు ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక...**

ఈ నెల ఆఖరి వరకు రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ నిర్మాణం చేపట్టేందుకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి పూర్తి చేస్తామని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించి తీరుతామని ఈ కార్యక్రమము ఐదేళ్ల వరకు కొనసాగుతుందని, ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తామన్నారు. ఈ నెలాఖరు వరకు ప్రతి నియోజకవర్గానికి 3500 రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల సంబంధించి లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాల కాలంలో 20 లక్షల ఇండ్లు కట్టించి ఇస్తామని, పేదల సొంతింటి కల నెరవేరుస్తామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటింటికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేపట్టాలని సూచించారు.

**28 మండలాల్లో..28 గ్రామాల్లో.. భూ భారతి..**

రాష్ట్రవ్యాప్తంగా 28 మండలాల్లో 28 గ్రామాల్లో భూభారతి పైలట్ ప్రాజెక్టు కింద రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, వీటిలో అత్యధికంగా సాదా బైనామాలకు సంబంధించిన భూ సమస్యలే వచ్చాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి చట్టం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, భూ సమస్యలు పరిష్కారం కాక కార్యాలయాలు చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయింన్నారు. ధరణిలో ఉన్న లోపాల వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేకపోయాయని, గత ప్రభుత్వ హాయంలో ఐదు సంవత్సరాల కాలంలో దాదాపు పది లక్షల భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు కంప్యూటర్లోనే ఉంచింది తప్పా పరిష్కారం చూపలేకపోయిందన్నారు. భూభారతి చట్టంలో ట్రిబ్యూనల్స్ ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని, భూమికి సరిహద్దులు ఏర్పాటు చేసుకోవడంతో పాటు భూ పంచాయతీలు రాకుండా చట్టంలో పలు అంశాలను పొందుపరీచామని పేర్కొన్నారు. స్వచ్ఛందంగా భూమిని సర్వే చేసుకునే రైతులకు సంబంధించి పాసుబుక్ లో మ్యాపులను పొందుపరుస్తామని తెలిపారు. రిజిస్ట్రేషన్ సమయంలో భూమికి సంబంధించిన సర్వే మ్యాప్ ను కూడా పొందుపరుస్తామన్నారు. భవిష్యత్తులో భూ సమస్యలు రాకుండా కూడా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. జూన్ 2 నుంచి తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని ఇందులో భాగంగా 10956 రెవెన్యూ గ్రామాలకు రెవెన్యూ అధికారులను కేటాయిస్తామని తెలిపారు. డిసెంబర్ 31 కి భూమి అమ్మకాలు..కొనుగోలు సంబంధించి పక్కాగా లెక్కలు తీసేలా భూభారతి చట్టంలో రూపొందించామని తెలిపారు. భూభారతి చట్టం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని, ప్రజలు మెప్పు పొందే చట్టమని, అద్భుతమైన భూభారతి పథకాన్ని రైతులంతా చక్కగా వినియోగించుకోవాలని తెలిపారు. రెవెన్యూ అధికారులు రైతులను ఇబ్బందులు పెట్టకుండా భూ సమస్యలు పరిష్కరించాలని సూచించారు.

**ధర్మపురిలో ఆర్డీవో..సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు..**

ధర్మపురి లో ఆర్డీవో కార్యాలయం, సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం ప్రకటించే జాబితాలో ధర్మపురి పేరే మొదటగా ఉంటుందని తెలిపారు. ఇందిరమ్మ పాలన అంటేనే పేదల కష్టాలు తీరుస్తుందన్నారు. అదేవిధంగా ఎండపల్లి బీర్పూర్ మండలాలకు సొంత కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రెవెన్యూ అధికారులు రైతులను ప్రేమగా బాధ్యతాయుతంగా అక్కున చేర్చుకొని సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.

**భూ సమస్యలు పరిష్కరించేందుకే భూభారతి చట్టం ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్...**

దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు.రైతులు ఇబ్బందులు పడకుండా వారి భూ సమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పకడ్బందీగా భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్నారని ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణకుమార్ పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలకులు తెచ్చిన ధరణి వల్ల రైతుల అనేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ధరణి వల్ల రైతులు అరిగోషపడ్డారని, భూభారతి చట్టం రైతులకు చుట్టమని చెప్పారు. రైతులు చట్టాన్ని ఉపయోగించుకొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. గత పాలకుల నిర్వాకం వల్ల రైతులు ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని మండిపడ్డారు. ధర్మపురి లో రెవెన్యూ డివిజన్ కార్యాలయం సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. ఇందుకోసం మంత్రి సానుకూలంగా స్పందించారు. వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గత బిఆర్ఎస్ పాలకులు ధర్మపురి నియోజకవర్గంలో సాగునీటిని అందించకుండా కేసీఆర్ హరీష్ రావు తమ సొంత ప్రాంతాలకు తీసుకెళ్లారని ఆరోపించారు. నాడు అధికారంలో ఉండగా బిఆర్ఎస్ పాలకులు ధర్మపురి అభివృద్ధి చేస్తామని వాగ్దానం చేసి పట్టించుకోలేదని పేర్కొన్నారు. ధర్మపురి లక్ష్మీనరసిం హస్వామి ఆశీస్సులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజల అండదండలతోనే ఎమ్మెల్యేగా విజయం సాధించా నని తెలిపారు. నియోజకవర్గాన్ని అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం పాటుపడుతున్నారని పేర్కొన్నారు.

**పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం గొప్పగా పనిచేస్తున్నది..జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ :**

గతంలో ఎన్నడూ చూడని విధంగా కనివిని ఎరుగని రీతిలో పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పగా పని చేస్తున్నదని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు అహర్నిశలు కష్టపడుతున్నారని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. 1975 సంవత్సరంలో నాడు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిన ఇందిరమ్మ ఇండ్లు నేటికీ గ్రామాల్లో చెక్కుచెదరకుండా ఉన్నాయన్నారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తూ సొంత ఇంటి కలను నెరవేరుస్తున్నదని తెలిపారు. కాంగ్రెస్ తోనే పేదల సంక్షేమం సాధ్యమవుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఇందిరమ్మ నిల నిర్మాణం సాధ్యమవుతుందన్నారు భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం అద్భుతంగా ఉందన్నారు. భూభారతి చట్టం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సమయంలో తనకు మాట్లాడే అవకాశం దక్కడం జీవితంలో మర్చిపోలేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదని, నాయకులు ప్రజలకు వివరించాలని సూచించారు.

**భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి..జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ : గ్రామాల వారీగా పక్కాగా భూ రికార్డులు..**

రైతులు ప్రజలకు సంబంధించిన భూ సమస్యలు పరిష్కరించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. బుగ్గారం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకున్నామని, భూ సమస్యలకు సంబంధించి 844 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇందులో అత్యధికంగా సాదాబైనామాకు సంబంధించిన దరఖాస్తులు ఎక్కువగా ఉన్నాయనీ, భూ సమస్యలను అన్నింటిని సత్వరమే పరిష్కరిస్తామన్నారు. గ్రామాల వారిగా రెవెన్యూ రికార్డులు భూ రికార్డులు భద్రంగా ఉండేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతులకు భూభారతి చట్టం ఎంతో మేలు చేస్తుందని సమస్యల పరిష్కారానికి చక్కగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పలువురు రైతులకు భూమి హక్కు పత్రాలను అందించారు. అంతకుముందు మంత్రి శ్రీనివాస్ రెడ్డిని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి శేష వస్త్రం, గజమాలతో ఘనంగా సన్మానించారు.

# ఆ ఊరంతా అప్పుల అప్పారావు లే..!

**- ఎక్కడ లోన్ తీసుకుంటారు తెలిస్తే షాకే...!!**

**పినపాక (మన వెలుగు) మే 17 :** దేవుడు వద్ద అప్పులు చేస్తున్న గ్రామస్తులు 20 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయం మనలో చాలామంది సాధారణంగా అప్పు తీసుకోవడానికి ఆలోచిస్తుంటారు అప్పు ఉండడం ఎందుకని అనేకమంది వెనకడుగు వేస్తారు కానీ ఈ ఊరిలో మాత్రం ప్రతి ఒక్కరు తప్పకుండా అప్పులు చేస్తుంటారు అది కూడా వ్యక్తులు బ్యాంకులో వద్ద కాదు ఏకంగా సీతారామచంద్ర స్వామి వద్దే అప్పు చేస్తుంటారు ఇక్కడి గ్రామస్తులు ఇంకా తీసుకున్న అప్పును తప్పనిసరిగా వడ్డీ కూడా చెల్లిస్తుంటారు ఇంతకీ ఈ గ్రామం ఎక్కడ ఉందో తెలుసా...? అశ్వాపురం మండల కేంద్రనికి కూతవేటు దూరంలో ఉన్న ఎస్సీ కాలనీ లో 350 కుటుంబాలు నివసిస్తుంటాయి ఈ గ్రామ వాసులంతా సీతారామ చంద్రస్వామి వద్ద అప్పు తీసుకోవడాన్ని మంచిదని



భావిస్తుంటారు ఈ సాంప్రదాయం గత 20 ఏళ్లుగా కొనసాగుతుంది గ్రామస్తులకు ఎవరికైనా సరే కనీసం 6000 వరకు ఇస్తుంటారు ఇంకా ఈ గ్రామస్తులు సీతారామచం ద్రస్వామి వద్ద తీసుకున్న రుణాలు తప్పనిసరిగా తీరుస్తుంటారు తీసుకున్న అప్పును ఏడాదిలోపు కచ్చితంగా తిరిగి ఇవ్వాల్సి ఉంటుంది ఆ సీతారామచంద్ర స్వామి కి ఆ గ్రామమంతా దాదాపుగా 20 లక్షల పైనే అప్పు ఉన్నారట పర్యవేక్షణ గ్రామస్తులంతా కలిసి ఒక కమిటీని సైతం ఏర్పాటు చేసుకుంటారు వీటి ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఆలయ నిర్వహణకు ఉపయోగిస్తుంటారు. 20 ఏళ్ల క్రితం ఆలయంలో హెూమాయగాల కార్యక్రమం నిర్వహించగా ఆదాయం వచ్చింది అయితే ఈ నగదును ఎక్కడ ఖర్చు చేయకుండా గ్రామస్తులకు రుణం ఇవ్వాలని ఆలయ కమిటీ నిర్ణయించింది ఫలితంగా అప్పటినుండి గ్రామస్తులకు రుణాలు ఇవ్వడం ప్రారంభమైంది గ్రామంలో చాలా మంది సీతారామచంద్రస్వామి వద్ద అప్పు తీసుకుని ప్రారంభిస్తే అనుకున్న పనులు దిగ్విజయంగా పూర్తిఅయితాయని భావిస్తారు సీతారామచంద్ర స్వామి వద్ద నుంచి తీసుకున్న అప్పుతో ఎంతో ఐశ్వర్యం కలుగుతుంది వ్యాపారం వాణిజ్యం అభివృద్ధి చెందింది ఫలితంగా గ్రామంలో ప్రతి ఒక్కరు అప్పు చేసేందుకు వస్తుంటారు అని గ్రామస్తులు తెలిపారు మరోవైపు దీనిని గమనించిన చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సీతారామచంద్రస్వామి వద్ద అప్పు తీసుకునేందుకు వస్తుంటారు కానీ ఈ అవకాశం కేవలం ఎస్సీ కాలనీ గ్రామస్తులకు మాత్రమే ఉందని నిర్వాహకులు స్పష్టం

# రేణుక ఎల్లమ్మ ఆలయం నిర్మాణం కోసం విరాళం



**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) మే 17 :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం వెల్గొండ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం నిర్మాణం కోసం బుగ్గారం మండల గౌడ సంఘం అధ్యక్షులు మూల శ్రీనివాస్ గౌడ్ రూ. 5000 విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో వెల్గొండ గ్రామ అధ్యక్షులు మంత్రి రమేష్ ఉపాధ్యక్షులు బండ్ర మల్లయ్య, మాజీ సర్పంచ్ మంత్రి రమేష్, ప్రధాన కార్యదర్శి మంత్రి పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారత సైనికుల ఘన విజయం ఆపరేషన్ సిందూర్

**- మనమూ దేశం కోసం' నినాదంతో ఇందూర్ నగరంలో భారీ తిరంగా ర్యాలీ**

**-అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పిలుపునిచ్చారు**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 17 :** ఇందూర్లో తిరంగా ర్యాలీని విజయవంతం చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పిలుపునిచ్చారు. భారత సైనికుల ఘన విజయం "ఆపరేషన్ సిందూర్"కు అద్దంపట్టేలా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "తిరంగా ర్యాలీ" కోసం ఇక్కడ ఇందూర్ నగరంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. సిటిజన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ కన్వీనర్ జి.వి. కృపాకర్ రెడ్డి అధ్యక్షతన సుభాష్ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ







సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పహల్గాం ఘటనలో ఉగ్రవాదులు భారతీయులపై చేసిన దారుణ హత్యలను దేశం మరచిపోదని పేర్కొన్నారు. ఆ ఘటనకు బదులుగా మోదీ ఆదేశాలతో భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్లో, కేవలం ఉగ్రవాద స్థావరాలపైనే దాడులు జరిపి 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టడం గర్వకారణమన్నారు. కాందహార్ హైజాకింగ్, పుల్వామా దాడుల్లో కీలక పాత్ర పోషించిన వ్యక్తుల హతమర్చడం ప్రత్యేకమన్నారు. పాకిస్థాన్ సామాన్యులపై కాకుండా టార్గెట్ చేసిన విధానం భారత సైనిక నీతికి నిదర్శనమన్నారు. ఆకాశ్ తీర్, బ్రహ్మోస్, సుదర్శన్ %ూ%-400 వంటి ఆధునిక రక్షణ వ్యవస్థలతో పాకిస్తాన్ డ్రోన్లను గాలిలోనే తరిమికొట్టిన తీరు ప్రపంచాన్ని ఆశ్చర్యపరి చిందన్నారు. ఇది ప్రధాని మోదీ నాయకత్వంలో దేశ రక్షణ రంగానికి లభించిన ప్రోత్సాహానికి చక్కని ఉదాహరణ అన్నారు. మేక్ ఇన్ ఇండియా ద్వారా స్వదేశీయంగా యుద్ధ పరికరాల తయారీ అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ విజయానికి గుర్తుగా, జాతీయ గౌరవానికి సంకేతంగా, 'మనమూ దేశం కోసం' నినాదంతో ఇందూర్ నగరంలో భారీ తిరంగా ర్యాలీని మే 19, సాయంత్రం 4:00 గంటలకు రాజరాజేంద్ర చౌరస్తా (%==% చౌరస్తా) నుండి గాంధీ చౌక్ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీని ప్రజలందరూ సంఘీభావంతో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ధన్ పాల్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఓంప్రకాశ్ దైమా, డా. వెంకటరమణ, యాదగిరి, నరసింహా, గజం ఎల్లప్ప, బుస్సాపూర్ శంకర్, పంచారెడ్డి ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అల్పాజోలం పట్టివేత

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 17 :** బోధన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని బెలాల్ గ్రామంలో ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ సీఐ స్వప్న ఆధ్వర్యంలో పలువురి ఇళ్లలో సోదాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ముస్తాబాద్ వీరాగౌడ్ ఇంటిలో 264 గ్రా. అల్పాజోలం (ఎక్స్ఏన్ఏఎక్స్) స్వాధీన పరుచుకొని, నిందితుడిని, నిషేధిత చట్టపరమైన చర్యల నిమిత్తం బోధన్ ఎక్సైజ్ స్టేషన్ కు అప్పగించినట్లు సీఐ స్వప్న తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ ఐ లు నరసింహాచారి, బి. రామ్ కుమార్, రాజన్న, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్స్ రామ్ బచ్చన్, గంగారాం మరియు సాయి కుమార్లు పాల్గొన్నారు.



# పశువుల అక్రమ రవాణా నిరోధానికి పకడ్బందీ చర్యలు

**- సమన్వయంతో పని చేస్తూ సమస్యలు తలెత్తకుండా చూడాలి**

**- బక్రీద్ సందర్భంగా సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్,సిపి**





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 17 :** పశువుల అక్రమ రవాణాను నిరోధించేందుకు గట్టి నిఘా కొనసాగించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అధికారులను ఆదేశించారు. బక్రీద్ వేడుకను పురస్కరించుకుని కలెక్టర్ అధ్యక్షతన శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జంతు సంక్షేమం, గోవధ నిషేధంపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పశువుల అక్రమ రవాణా నిరోధం, జంతు సంక్షేమ నియమాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్, సీ.పీ సమీక్షించారు. బక్రీద్ పండుగను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. జంతు సంక్షేమం కోసం ఉద్దేశించిన చట్టాల ఉల్లంఘన జరగకుండా చూడాలని అన్నారు. గోవధ నిషేధ చట్టం 1977 ప్రకారం గోవులను వధించడంపై నిషేధం ఉందని, తెలంగాణాలో ఒంటెలను కూడా వధించకుండా నిషేధం అమలులో ఉందని సూచించారు. ఈ విషయాలపై ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పిస్తూ, ఎక్కడ కూడా గోవులు, ఒంటెలను వధించకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పశువులను స్లాటర్ హౌజ్ లలోనే వధించాలని, రోడ్లపై ఎక్కడబడితే అక్కడ వధించరాదని సూచించారు. పశువులను తరలించడానికి, వాటిని వధించడానికి ముందు తప్పనిసరిగా పశు వైద్యాధికారిచే ధ్రువీకరణ పొందాలని అన్నారు. బక్రీద్ పండుగ దృష్ట్యా వెటర్నరీ వైద్యులు అన్ని చోట్ల సరిపడా సంఖ్యలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. పశువుల అక్రమ రవాణాను నిరోధించేందుకు జిల్లాలోని కందకుర్తి, సాలూర, పోతంగల్, ఖండ్ గావ్ అంతర్రాష్ట్ర చెక్ పోస్టులతో పాటు, సాటాపూర్, యంచ, ఇందల్వాయి, ఉమ్మెడ, జన్నెపల్లి, మామిడిపల్లి తదితర ప్రాంతాల వద్ద ప్రత్యేకంగా అంతర్ జిల్లా చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నామని సీ.పీ తెలిపారు. రెవెన్యూ, పోలీస్, రవాణా శాఖలకు చెందిన అధికారులు నిరంతరం నిఘా ఉండేలా పర్యవేక్షణ జరపాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పశువులను తరలిస్తే వెంటనే సీజ్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పశువుల అక్రమ రవాణాకు సంబంధించి ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించాలని, క్షేత్రస్థాయికి వెళ్లి శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా సంయమనంతో వ్యవహరిస్తూ అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు హితవు పలికారు. సీజ్ చేసిన పశువులకు తగిన షెల్టర్ కల్పిస్తూ, వాటికి పశుగ్రాసం, నీటి వసతి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సాటాపూర్, ఇందల్వాయి తదితర చోట్ల కొనసాగే పశువుల వారాంతపు సంతలలో నిబంధనలకు అనుగుణంగా, పశు సంరక్షణ చట్టానికి లోబడి క్రయవిక్రయాలు జరిగేలా చూడాలన్నారు. వ్యర్థాలను ఎక్కడబడితే అక్కడ పారవేయకుండా చూడాలని, వ్యర్థాలను వెంటదివెంట జనావాసాలకు దూరంగా తరలించేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల అధికారులకు సూచించారు. సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతావరణంలో బక్రీద్ వేడుక జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వర రావు, ట్రాన్స్కో ఎస్.ఈ రవీందర్, నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ ఏ.సీ.పీలు రాజా వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డి, పోలీస్, రెవెన్యూ, పశు సంవర్ధక, పంచాయతీ, మున్సిపల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రగతిశీల మహిళా సంఘం ( పి.ఓ.డబ్ల్యు)జిల్లా నాయకురాలు



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 17 :** తెలంగాణ మహిళల ఆత్మ అభిమానం రాష్ట్ర ప్రభుత్వం దెబ్బ తీసిందని,అందాల పోటీల్లో పాల్గొనే మహిళల కాళ్లు తెలంగాణ మహిళాలతో కడిగించి ప్రభుత్వం తెలంగాణ పరువు తీసినందని,ప్రగతిశీల మహిళా సంఘం ( పి.ఓ.డబ్ల్యు) జిల్లా నాయకురాలు, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షురాలు పి. రమ, సహాయ కార్యదర్శి ఆర్. పుష్పలత, సిరికొండ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఇ. జమున, బి. లావణ్య లు శుక్రవారం నాడు సంయుక్త ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి కృషి చేస్తామని, మహిళల ఆత్మగౌరం పెంపొందిస్తామని ఇలా మహిళాల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయడం సిగ్గుచేటు అన్నారు.మహిళలని హార్దికంగా అభివృద్ధి చేయడానికి అన్ని రంగాల్లో మహిళలకు ప్రోత్సహిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల మహిళలు వ్యతిరేకిస్తున్న అందాల పోటీలు నిర్వహించడం శోచనీయమన్నారు. ప్రభుత్వం వద్ద డబ్బులు లేవంటూనే మహిళలందరూ వ్యతిరేకించిన అందాల పోటీలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడి మహిళలను అరెస్ట్ చేసి మరి నిర్వహించడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ మహిళలు అంటే పోరాటానికి పౌరుషానికి మరో పేరు అని అలాంటి మహిళల ఆత్మ అభిమానం దెబ్బతీసేలా, గౌరవమును కించపరిచేలా అందాల పోటీలా లో పాల్గొనే మహిళల కాళ్లను తెలంగాణ మహిళాల చేత కడిగించడం తెలంగాణ మహిళలను అవమానపర్చడం అన్నారు.అందాల పోటీల్లో పాల్గొనేవారు ప్రభుత్వంకి అతిథులు కావచ్చు కానీ ఇక్కడి పేద మహిళలతో కాళ్లు కడిగించడం సరి అయిన పద్ధతి కాదు అన్నారు. తెలంగాణ మహిళలను కించపరిచిన రాష్ట్ర ప్రభుత్వం, ప్రధానంగా ముఖ్యమంత్రి తెలంగాణ మహిళలకు క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**- ధాన్యం కొనుగోలు, రవాణా చేయు సందర్భంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**- ప్రభుత్వం సూచించిన ప్రకారం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు నిర్వహించాలి**

**- మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**





**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 17 :** శనివారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని నెల్లికుదురు, మదనతుర్తి, ఎర్రబెల్లిగూడెం వద్ద కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిర్వహిస్తున్న రిజిష్టర్ లను పరిశీలించారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని, కొనుగోలు కేంద్రాలలో సరిపడా గన్ని బ్యాగులు, టార్పాలిన్ లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, వాతావరణ మార్పు దృష్ట్యా అకాల వర్షాలు సంభవించే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడవకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ సూచించిన ప్రకారం రైతుల నుండి ధాన్యంలో సేకరించడం జరుగుతుందని రైతులు ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు.ధాన్యం కొనుగోళ్లు, రవాణా చేయు సందర్భంలో కేంద్రాల నిర్వహకులు సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్స్, ప్రతి ఒక్కరూ అప్రమత్తతతో ఉండాలన్నారు.గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో ఈ సంవత్సరం అధిక దిగుబడి ఉన్నందున అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలు , తదితర అంశాలపై జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకుందని తెలిపారు. క్లస్టర్ అధికారులు, తహసిల్దార్లు సంబంధిత కేంద్రాల వద్ద ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం, సందర్శిస్తూ డిమాండ్ కనుగుణంగా లారీలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు, ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేసవి తీవ్రత నేపథ్యంలో కేంద్రాల వద్ద త్రాగునీరు సౌకర్యం కల్పించాలని, వైద్య సౌకర్యాలు ఓ ఆర్ ఎస్, తదితర మందులను అందుబాటులో ఉంచుకోవాలని కోరారు, అనంతరం ఎర్రబెల్లి గూడెం సబ్ సెంటర్ ని తనిఖీ చేశారు. సబ్ సెంటర్ లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, అక్కడ పనిచేస్తున్న సిబ్బంది పనితీరు, తనిఖీ చేసి ప్రస్తుత వేసవికాలం నేపథ్యంలో ప్రజలకు ఓఆర్ఎస్ , మందులు సిద్ధంగా ఉంచుకోవాలని ఎండ తీవ్రత వడగాలుల పై అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లా కేంద్రం కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) , కె.వీరబ్రహ్మచారి, ధాన్యం కొనుగోళ్లపై అందుబాటులో ఉంటారని ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఈ సమస్యలు వచ్చిన వెంటనే సంప్రదించాలని ఆయన కోరారు.ఈ సందర్శనలో నెల్లికుదురు మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యానవన అధికారి జీనుగు మరియన్న, స్థానిక తహసిల్దార్ కె.రాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకాల వర్షాల వల్ల ధాన్యం తడిసినరైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్**



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 17 :** వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ కలెక్టరేట్ లో వరి కొనుగోలు పై కలెక్టర్,డిఎం సివిల్ సప్లై అధికారులు, జిల్లా సిపి సాయి చైతన్య, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్, వివిధ రైస్ మిల్లుల యజమానులు, సంబంధిత అధికారులతో శనివారం ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో వరి కొనుగోలులో జరుగుతున్న జాప్యం, లారీల కొరత, హమాలీల కొరత,రైస్ మిల్లు వద్ద ధాన్యం కలిచేయడం వంటి పలు అంశాలపై మహేష్ కుమార్ గౌడ్ రెండు గంటలు సుదీర్ఘ చర్చ జరిపారు. వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఆకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యం, రైతుల ఇబ్బందులను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పారాబాయిల్డ్ రైస్ శాతాన్ని పెంచే విధంగా పౌరసరఫరాల మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి తో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణు పాల్గొన్నారు. ధాన్యం,రైతుల ఇబ్బందులను తెలుసున్న మహేష్ కుమార్

# మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

**ప్రతి ఇంట్లో రూఫ్‌టాప్ గార్డెన్స్ ఏర్పాటు చేయాలి**

**మొక్కలు నాటడం...సంరక్షించడం ప్రతిఒక్కరి బాధ్యత**

**బీట్ ద హీట్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆనంద్**





పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ మొక్కలను విరివిగా పెంచాలని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ పిలుపునిచ్చారు.

స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా నెల్లూరు నగరంలోని రిత్విక్ ఎన్ క్లేవ్‌లోని వాటర్‌ట్యాంక్ పార్కులో శనివారం బీట్ ద హీట్ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆనంద్, నగర కమిషనర్ నందన్, స్థానిక నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, స్థానికులు, అధికారులు పాల్గొని మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతినెలా మూడోశనివారం స్వర్ణ ఆంధ్ర..స్వచ్ఛ ఆంధ్ర పేరుతో ప్రభుత్వం పర్యావరణ హితం కోసం ప్రత్యేక థీమ్‌తో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ వారం బీట్ ద హీట్ పేరుతో వేసవి ఉష్ణోగ్రతలను తగ్గించుకోవడం, ఎండవేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా మెప్మా ఆధ్వర్యంలో 10 వేల కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా మహిళలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. పట్టణప్రాంతాల్లో భారీగా పెరుగుతున్న భవన నిర్మాణాల వలన రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత ఎక్కువగా పెరిగే అవకాశం వుందన్న కలెక్టర్, ఉష్ణోగ్రతలు కొంతమేర అయినా తగ్గించేందుకు కిచెన్ గార్డెన్స్, రూఫ్‌టాప్ గార్డెన్స్ పట్ల మహిళలు ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. దీంతో ఇంటికి అవసరమయ్యే కూరగాయలు కూడా లభిస్తాయని, ఖర్చు తగ్గుతుందని, పర్యావరణం మెరుగుపడి ఆహ్లాదకర వాతావరణం లభిస్తుందన్నారు. మనసుకు కూడా ప్రశాంతత లభిస్తుందన్నారు. జిల్లాలో మెప్మాసభ్యులు సుమారు 200మంది వరకు ఈ తరహా గార్డెన్స్‌ను తమ ఇంటిలో ఏర్పాటుచేసినట్లు చెప్పారు. మరో ఆరునెలల్లో సుమారు 10వేల మందికి అవగాహన కల్పించి కిచెన్ గార్డెన్స్‌ను ప్రోత్సహించనున్నట్లు చెప్పారు. ప్రతిఒక్కరూ స్థానికంగా ఖాళీగా వున్న స్థలాల్లో మొక్కలను నాటాలన్నారు. భవిష్యత్‌తరాల ప్రయోజనాల కోసం మొక్కలను నాటడం...వాటిని సంరక్షించడం మనందరి బాధ్యతగా భావించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు జాషువా, కార్పొరేషన్ అధికారులు, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**నీరజ ఇంట్లోని రూఫ్ టాప్ గార్డెన్లను సందర్శించిన కలెక్టర్**

నగరంలోని పొదలకూరురోడ్డు లేక్‌వ్యూకాలనీలో గల ప్రైవేటు ఉపాధ్యాయురాలు నీరజ ఇంటిని కలెక్టర్ ఆనంద్ సందర్శించారు. ఇంటి వరండాలో, మిద్దెపైన కూరగాలు, పండ్లు, పూలు మొదల్కెన మొక్కలను పరిశీలించి నీరజ కుటుంబసభ్యులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. మొక్కలను ఎలా పెంచుతున్నారు? ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయి... ప్రతిరోజూ ఎంత సమయం కేటాయిస్తున్నారు... మొదల్కెన వివరాలను నీరజను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. తమ ఇంటికి అవసరమయ్యే కూరగాయలు తామే పండిరచుకోవడంతో పాటు మొక్కల పెంపకంతో మనసుకు ఆహ్లాదకరంగా వుంటుందని... మంచి ఆహారం లభించడంతోపాటు వేసవి ఉష్ణోగ్రత ప్రభావం కూడా తగ్గుతుందని.. ఇలా చాలా ప్రయోజనాలున్నాయని నీరజ కలెక్టర్‌కు వివరించారు. తన భర్త సురేష్ సహకారంతోనే ఈ మొక్కల పెంపకం సాధ్యమైందని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆమెను ప్రత్యేకంగా అభినందించి మెప్మా గ్రూపుల్లోని మహిళలకు ఇంట్లోనే మొక్కల పెంపకంపై అవగాహన కల్పించాలని, ఇందుకు మెప్మా తరపున సహాయసహకారాలు అందిస్తామని చెప్పారు. నీరజ కుటుంబసభ్యులతో కలెక్టర్ గ్రూపు ఫొటో దిగారు. నీరజ కుటుంబాన్ని స్ఫూర్తిగా తీసుకొని స్థానిక మహిళలందరూ

## "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర" కార్యక్రమాల్లో భాగస్వాములు కండి

**నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల మూడవ శనివారం చేపడుతున్న "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర" కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పర్యావరణ సంరక్షణ కోసం మొక్కల పెంపకం ఆవశ్యకతను గుర్తించాలని నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ తెలియజేశారు.స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నగరవ్యాప్తంగా అన్ని డివిజన్లలో 'బీట్ ది హీట్' అంశంపై పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేలా మొక్కలను నాటి సంరక్షించే చర్యలను శనివారం చేపట్టారు.స్థానిక 27 వ డివిజన్ రిత్విక్ ఎన్ క్లేవ్ పార్కులో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆనంద్, రూరల్ నియోజకవర్గం నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలతో కలిసి కమిషనర్ నందన్ పాల్గొని వారి మాతృమూర్తుల పేరిట మొక్కలను నాటారు. అనంతరం కమిషనర్ అందరిచేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి ఉష్ణోగ్రతలు తగ్గించేందుకు, ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిగా నాటి సంరక్షించాలని సూచించారు.స్వయం సహాయక బృందాల ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పర్యావరణహితమైన వస్తువుల ఉత్పత్తి, వినియోగంపై మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.నగర పరిధిలోని గృహాల పైన మహిళలందరూ చిన్న చిన్న మొక్కలతో రూఫ్ టాప్ గార్డెన్లను ఏర్పాటు చేసుకోవాలని, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని వారు ఆకాంక్షించారు.నగర వ్యాప్తంగా పచ్చదనాన్ని పరిరక్షించేందుకు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలోని 64 పార్కులలో వాకర్స్ అసోసియేషన్ భాగస్వామ్యంలో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాలను చేపడుతున్నామని కమిషనర్ తెలిపారు. మొక్కలను నాటి

# హాలీవుడ్ నటుడు టామ్ క్రూజ్‌తో నీహారిక నమ్మలేక పోతున్నానంటూ..ఎమోషనల్



ప్రపంచవ్యాప్తంగా యాక్షన్ ప్రియులు ఎంతగానో అభిమానించే టామ్ క్రూజ్‌ను కలవడం సంతోషంగా ఉందని నటి నీహారిక చెప్పారు. ఇది నిజమేనని నమ్మడానికి చాలా సమయం పట్టేలా ఉందని ఆశ్చర్యం వ్యక్తంచేశారు. అంతేకాకుండా.. కలలో కూడా తాను ఇలాంటిది ఊహించలేదంటూ తన ఆనందాన్ని తెలియజేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. దీనిని చూసిన సినీ ప్రముఖులు, నెటిజన్లు.. నువ్వు సూపర్ లక్కీ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. హాలీవుడ్ ప్రముఖ నటుడు టామ్ క్రూజ్‌ను సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్, నటి నిహారిక కలిశారు. టామ్ క్రూజ్ నటించిన 'మిషన్ ఇంపాసిబుల్: ద ఫైనల్ రెకనింగ్' సినిమా ప్రీమియర్ యూకేలో జరిగింది. తమ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా వివిధ దేశాలకు చెందిన సోషల్‌మీడియా తారలను ఈ ప్రీమియర్ షోకు టీ–మ్ ఆహ్వానించింది. ఇందులో పాల్గొన్న నిహారిక.. టామ్ క్రూజ్‌తో ఫొటోలకు పోజులిచ్చారు. దీనికి సంబంధించిన ఒక ప్రత్యేక వీడియోను ఆమె ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా విశేష ప్రేక్షకాదరణను సొంతం చేసుకున్న 'మిషన్ ఇంపాసిబుల్' ఫ్రాంఛైజీల్లో భాగంగా రూపొందిన ఎనిమిదో చిత్రమిది. స్పై యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో క్రిస్టోఫర్ మేక్‌క్వారీ దీనిని రూపొందించారు. శనివారం ఈ సినిమా ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా టామ్ క్రూజ్ కేన్స్ వేడుకల్లోనూ పాల్గొన్నారు. 'మిషన్ ఇంపాసిబుల్: ది ఫైనల్ రెకనింగ్' ను కేన్స్‌లో ప్రదర్శించారు. ఈ ప్రీమియర్ ముగిసిన తర్వాత ప్రేక్షకులు ఐదు నిమిషాల పాటు– నిలబడి చప్పట్లు– కొట్టడం విశేషం. దీంతో ఆయన భావోద్వేగానికి గురయ్యారు. తన సినీ ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. 'ఈ ఫ్రాంఛైజీలో నన్ను భాగం చేసినందుకు దర్శకుడికి కృతజ్ఞతలు. నా దశాబ్దాల ప్రయాణంలో నేను వేసిన ప్రతి అడుగుకు మీరు సహకరించారు. ఈరోజు ఇక్కడ కేన్స్‌లో ఇలాంటి అద్భుతమైన క్షణాలు గడుపుతానని కలలో కూడా ఊహించలేదని అన్నారు. సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా పేరు తెచ్చుకున్న నిహారిక ప్రస్తుతం సినిమాల్లోనూ యాక్ట్ చేస్తున్నారు.

# నయనతారను ఒప్పించేశారు చిరు సరసన మరోమారు ఓకే

ఒక్కోసారి అలా అలా జరిగిపోతుంది. అయితే దేనికైనా టైమ్ రావాలి... అంతే! అగ్ర కథానాయకుడు చిరంజీవి , దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో ఒక కొత్త సినిమా పట్టాలెక్కిన విషయం తెలిసిందే. ఈ సినిమా కథానాయికగా నయనతార నటించనున్నారంటూ గత కొన్ని రోజుల నుంచి వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఆ వార్తలను నిజం చేస్తూ.. నయనతార కథానాయికగా నటిస్తున్నారని టీమ్ అధికారికంగా ప్రకటించింది. ఓ ఆసక్తికర వీడియోను ఈ సందర్భంగా పంచుకుంది. ఇందులో నయనతార కథానాయికగా నటిస్తున్నారని చెప్పింది. ఒక ఆసక్తికర వీడియోను పంచుకుంది. వీడియో చివర్లో చిరంజీవి మేనరిజంలో 'హలో మాస్టారు.. కెమెరా కొద్దిగా రైట్ టర్నింగ్ ఇచ్చుకోమ్మా ' అంటూ ఆమె చెప్పిన సంభాషణలు ఆకట్టుకునేలా ఉన్నాయి. టీమ్‌లోకి ఆమెను స్వాగతిస్తూ చిరు సైతం పోస్టు పెట్టారు. హ్యాట్రిక్ మూవీకి స్వాగతం. ఆమెతో కలిసి పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. 'సైరా నరసింహారెడ్డి', 'గాడ్ ఫాదర్' తర్వాత చిరు – నయన్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రమిది. తనదైన మార్క్ కామెడీ, యాక్షన్‌తో అనిల్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. సాహు గారపాటి, చిరంజీవి తనయ సుస్మిత సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరు.. ఇందులో తన అసలు పేరు శంకర్ వరప్రసాద్ పాత్రలో నటించనున్నారు. ఇందులో ఇద్దరు కథానాయికలు కనిపించే అవకాశం ఉందని ఓ పాత్ర కోసం అదితిరావు హైదరిని సంప్రదించారని సమాచారం. భీమ్స్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాని వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేసేందుకు దర్శక, నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.



# నిధి అన్వేషకుడు

తన కొత్త సినిమాలో కథానాయకుడు నాగచైతన్యట్రెజర్ హంటర్ పాత్రలో సందడి చేయనున్నారు. ఆ పాత్ర పేరు అర్జున్. నిధి అన్వేషణలో అర్జున్ చేసిన సాహసాలు ఎలాంటివన్నది తెరపైనే చూడాలి. 'విరూపాక్ష'తో ఘన విజయాన్ని సొంతం చేసుకున్న కార్తీక్ దండు దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. నాగచైతన్య సరసన మీనాక్షి చౌదరి నటిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ కలిసి రూపొందిస్తున్నాయి. బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్, సుకుమార్ నిర్మాతలు. బాపినీడు సమర్పకులు. ప్రస్తుతం హైదరాబాద్‌లో చిత్రీకరణ జరుగుతోంది. నాయకానాయికలపై కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు.


మీనాక్షి చౌదరి

**భారీస్థాయిలో గుహ సెట్ నిర్మాణం**

ఈ సినిమా కోసం అత్యంత సహజమైన ఓ భారీ గుహ సెట్‌ని తీర్చిదిద్దారు. ప్రొడక్షన్ డిజైనర్ శ్రీనాగేంద్ర తంగల నేతృత్వంలో రూపొందించిన ఈ గుహలోనే 18 రోజులుగా చిత్రీకరణ జరుగుతోంది. శుక్రవారం ఈ సెట్‌లోనే చిత్రబృందం మీడియా ప్రతినిధులతో సమావేశమైంది. ఈ గుహ నేపథ్యంలో వచ్చే 20 నిమిషాల సన్నివేశాలు సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని దర్శకుడు తెలిపారు. "గుహ నేపథ్యంలో సన్నివేశాల్ని విజువల్ ఎఫెక్ట్స్‌తో చేసేందుకు ఆస్కారం ఉంది. కానీ నిజంగా ఆ గుహలో ఉంటూ చిత్రీకరణ చేస్తే కలిగే అనుభూతి వేరు" అన్నారు దర్శకుడు. "హీరో ట్రెజర్ హంటర్ పాత్రలో కనిపిస్తారు. అలాగని ఇది నిధి అన్వేషణ చుట్టూ సాగే కథ కాదు. వర్తమాన అంశాలతో ముడిపడిన కథ ఇది. ప్రేక్షకులు ఓ కొత్త అనుభూతికి గురయ్యేలా కథ, కథనాలు ఉంటాయ"ని అన్నారు.

**కొత్త లుక్‌లో...**

కథానాయకుడు నాగచైతన్య ఇందులో ఓ కొత్త రకమైన లుక్‌లో కనిపించనున్నారు. "ఇందులో లుక్ కోసం చాలా కసరత్తులు చేశాం. కృత్రిమ మేధ (ఏఐ) సాయం తీసుకుని కొత్త లుక్‌పై నిర్ణయం తీసుకున్నాం" అన్నారు నాగచైతన్య. ఇదివరకు 'తండేల్', ఇప్పుడు ఈ సినిమా... కథలే ఇలా కొత్త ప్రయత్నాలు చేయడానికి కారణమవుతున్నాయని, సాహసం చేస్తున్న భావన ఎప్పుడూ కలగలేదని చెప్పారాయన. బ్రహ్మగిరి సెట్ మూడు దశలుగా ఉంటుందని, యాభై రోజులు శ్రమించి సెట్‌ని తీర్చిదిద్దినట్టు చెప్పారు శ్రీనాగేంద్ర తంగాల. అద్భుతమైన ఈ కథకి తగ్గట్టుగానే, భారీ హంగులతో చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నట్టు చెప్పారు నిర్మాత బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్. కథకు తగ్గట్టే యాక్షన్ సన్నివేశాలు ఉంటాయని తెలిపారు ఫైట్ మాస్టర్ విజయ్.

# కన్నప్ప చరిత్ర తెలియని వారే తప్పు పడతారా ?

## మూవీ ప్రమోషన్‌లో మంచు విష్ణు ఆసక్తికర వ్యాఖ్యలు



నటుడు మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటించిన 'కన్నప్ప' జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఓ పాడ్ కాస్ట్‌లో పాల్గొన్న విష్ణు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. కన్నప్ప సినిమా ఎలా ఉంటుందో తెలియకుండానే కొంతమంది ఇందులోని సన్నివేశాలను తప్పుపడుతూ సెన్సార్ బోర్డ్‌కు లెటర్లు రాశారు. అది తెలిసి వాళ్లకు మన చరిత్ర గురించి తెలియదని నవ్వుకున్నాను. శ్రీకాళహస్తి లోని అర్చకులందరికీ 'కన్నప్ప'ను చూపించాం. ఏమైనా పొరపాట్లు– ఉంటే చెప్పమని అడిగాం. ఇందులో ఒక్క ఫ్రేమ్ కూడా మార్చొద్దని వారు అన్నారు. 'భక్తి అంటే ఏంటో ఇందులో చూపించారుని ప్రశంసించారు. అదే నా బలం. ఈ చిత్రం కోసం అనుకున్న దానికంటే ఎన్నో రెట్లు ఎక్కువ ఖర్చు పెట్టాను. ఎంత అనేది మాత్రం చెప్పను. ఇటీవల ఎదురైన పరిస్థితుల వల్ల నేను బాధ పడ్డాను. బాధ అనేది చిన్న పదం అవుతుంది. ప్రస్తుతం నేను దేని గురించి ఆలోచించడం లేదు. మా నాన్న సంతోషంగా ఉండాలి. ఆయన పడిన కష్టానికి నేను ఆయనకు మంచి పేరు తీసుకురాకపోయినా ఫర్వాలేదు. కానీ.. ఆయనకు చెడ్డపేరు తీసుకురాకుడదు. అదే నా తపన. నేను ఇప్పుడు పూర్తిగా శివ భక్తుడిగా మారిపోయాను. ఆయన ధ్యానం చేసుకుంటున్నా కాబట్టి పాజిటివ్‌గా ఉండగలుగుతున్నాను. నేను, ప్రభాస్ చాలా క్లోజ్. అతడు ఎంత గొప్ప నటుడో అతడికి కూడా తెలియదు. ప్రభాస్‌లా చాలా తక్కువమంది ఉంటారు. కెరీర్ ప్రారంభంలో అందరూ సింపుల్‌గానే ఉంటారు. కానీ.. ఇంతపెద్ద స్టార్‌గా ఎదిగాక కూడా అలానే ఉండడం అతని గొప్పతనం. మేము ఎప్పటికీ సోదరులమే. రక్తం పంచుకొని పుట్టినవాళ్లే ఈరోజు నా పతనం కోరుకునేటప్పుడు.. నేను, ప్రభాస్ రక్తం పంచుకొని పుట్టకపోయినా నా మంచి కోరుకుంటున్నాడు. అందుకే ఎన్ని జన్మలకైనా అతడికి రుణపడి ఉంటాను. ఈ కథ కోసం ఎంతోమంది సాయం చేశారు. విజయేంద్రప్రసాద్ సలహాలు కూడా తీసుకున్నాను. మోహన్‌లాల్ పాత్ర అందరినీ సర్‌ప్రైజ్ చేస్తుంది. 'కన్నప్ప' భారీ స్థాయిలో విడుదల కానుంది. 2000లకు పైగా థియేటర్‌లలో దీన్ని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. ఈ స్థాయిలో విడుదల అవుతున్నందుకు నాకెంతో ఆనందంగా ఉంది. ఈ విషయంలో ప్రభాస్, మోహన్‌లాల్, అక్షయ్‌కుమార్‌లకు థాంక్స్ చెప్పాలి. ఒక నటుడిగా మంచి పేరు సొంతం చేసుకోవాలన్నదే నా కోరిక అన్నారు.

# కేన్స్‌లో జాక్వెలిన్ అందాలు

సినిమా ప్రదర్శనలు.. రెడ్‌కార్పెట్‌పై తారల మెరుపుల మధ్య కేన్స్ చిత్రోత్సవాలు ఘనంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే ఈ వేడుకలో నిర్వహించిన రెడ్‌సీ ఫిల్మ్ ఫెస్టివల్‌లో 'ఉమెన్ ఇన్ సినిమా' అనే కార్యక్రమానికి హాజరైంది అందాల తార జాక్వెలిన్ ఫెర్నాండెజ్. చిత్రపరిశ్రమలో నటీమణుల్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎరుపు రంగు గౌనులో సందడి చేసిందీమె. తాజాగా దీనికి సంబంధించిన ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పంచుకుంటూ ఓ పోస్ట్ పెట్టింది జాక్వెలిన్. "కేన్స్‌లో నిర్వహించిన 'ఉమెన్ ఇన్ సినిమా' కార్యక్రమంలో నేనూ భాగమైనందుకు గౌరవంగా భావిస్తున్నా. సినిమా.. నా ప్యాషన్. ఈ సినీరంగంలో నాలాంటి ఎంతో మంది మహిళల్ని ప్రోత్సహించడానికి ఏర్పాటు చేసిన ఈ వేడుక గురించి చెప్పడానికి మాటలు సరిపోవట్లేదు. ప్రపంచ సినిమాలో మార్పు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్న నటీమణులకు మద్దతు ఇవ్వడం గొప్ప విషయమ"ని ఆ పోస్ట్‌లో పేర్కొంది.


జాక్వెలిన్ ఫెర్నాండెజ్

# ఊహించని విధంగా..

ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా 'వార్ 2' బృందం నుంచి ఓ కీలకమైన అప్‌డేట్ రానుంది. ఆ విషయాన్ని కథానాయకుడు హృతిక్ రోషన్ స్వయంగా వెల్లడించారు. హృతిక్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రధారులుగా 'వార్2' రూపొందుతున్న సంగతి తెలిసిందే. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నారు. యశ్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా ఈ చిత్రం రూపొందుతోంది. భారీ అంచనాలున్న ఈ సినిమా ఈ ఏడాది ఆగస్టు 14న హిందీ, తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానుంది. ఈ నెల 20న ఎన్టీఆర్ పుట్టినరోజు. ఈ సందర్భంగా ఈ చిత్రం నుంచి ఎన్టీఆర్ లుక్ కానీ, ఇతర అప్‌డేట్స్ కానీ బయటికి వస్తాయనే అంచనాలతో ఉన్నారు అభిమానులు. అది నిజమేనని చాటుతూ, ఎన్టీఆర్‌ని ఉద్దేశించి హృతిక్ ఎక్స్ ద్వారా ఓ పోస్ట్‌ని పంచుకున్నారు. 'తారక్... మే 20న ఏ అప్డేట్ రాబోతోందో, అసలు ఏం జరగబోతోందో తెలుసా? నువ్వు అస్సలు ఊహించలేవు. అంతా సిద్ధంగా ఉన్నారా?' అంటూ ఆ పోస్ట్‌లో రాసుకొచ్చారు హృతిక్.


ఎన్టీఆర్